
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
బుధవారం 1 జూలై 2026

# రైతుల కోసం పోరాడితే కేసులా...? ప్రశ్నిస్తే 'రౌడీ షీటర్' ముద్రా...?

అనంతపురం, జూన్ 30 (అనంత ప్రభ)
అమరావతి రైతుల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలవడానికి వెళ్లిన వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులపై దాడులకు పాల్పడటం, అనంతరం వారిపైనే కేసులు నమోదు చేయడం కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు నిదర్శనమని వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో మాట్లాడారు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నవీన్ రెడ్డి, విజయ్ రెడ్డి పాల్గొన్ని మాట్లాడారు

రైతుల కోసం గళమెత్తిన వైఎస్సార్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య పై కేసు నమోదు చేయడమే కాకుండా, అధికారానికి అనుకూలంగా ఉన్న కొన్ని మీడియా సంస్థలు ఆయనను "రౌడీ షీటర్"గా ప్రచారం చేశాయని ఆయన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనపై రౌడీ షీట్ నమోదైందని అధికారికంగా ఎక్కడా నిర్ధారణ లేకపోయినా, అలాంటి ముద్ర వేయడం మీడియా నైతిక విలువలకు విరుద్ధం కాదా? అని ప్రశ్నించారు.

ప్రభుత్వానికి ప్రశ్నలు వేస్తే 'రౌడీ', రైతుల పక్షాన నిలిస్తే 'నేరస్థుడు' అనే ముద్ర వేయడమే ఇప్పుడు కొత్త పాలనా విధానమా? ఇదేనా నారా లోకేష్ చెప్పే సుపరిపాలన? ఇదేనా పవన్ కళ్యాణ్ కలల ఆంధ్రప్రదేశ్? అని ఎద్దేవా చేశారు.

మంత్రి నారా లోకేష్ విద్యా సంస్కరణల పేరుతో సభల్లో గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ వాస్తవానికి ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే నిర్ణయాలే తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, విద్యార్థులకు కనీస సౌకర్యాల లేమి, హాస్టళ్ల దుస్థితి, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై నెలకొన్న అనిశ్చితి వంటి సమస్యలు పెరుగుతున్నా ప్రభుత్వం ప్రచారాలకే పరిమితమైందన్నారు.ప్రశ్నించే గొంతుకగా వస్తానన్న పవన్ కళ్యాణ్, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వారినే మౌనం చేయడాన్ని చూస్తూ ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని రైతులపై దాడులు జరిగినప్పుడు ఆయన గొంతు ఎందుకు వినిపించడం లేదు? విద్యార్థుల సమస్యలు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు మీరు మాపై "కేసులు పెట్టొచ్చు... కానీ గొంతులు నొక్కలేరని "రైతు కోసం, విద్యార్థి కోసం మాట్లాడటం నేరమైతే... ఆ నేరం మేము మళ్లీ మళ్లీ చేస్తామని "పోరాటం మా వైస్సార్సీపీ రక్తంలో ఉందని తెలియజేసారు

వైస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ నగర అధ్యక్షులు కైలాష్ మాట్లాడుతూ పుస్తకాలు లేవు... ఉపాధ్యాయులు లేరు... ఉద్యోగాలపై స్పష్టత లేదు... కానీ ప్రచారంలో మాత్రం విద్యా విప్లవం అంటున్నారు. ఇది విద్యా సంస్కరణా? లేక ప్రభుత్వ విద్యపై ప్రయోగాలా? అని నిలదీశారు.



రైతుల సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నా, రైతులకు అండగా నిలిచిన వారిపై కేసులు నమోదు చేయడం ప్రభుత్వం అసహనానికి నిదర్శనమన్నారు. రైతును కాపాడాల్సిన ప్రభుత్వం రైతు తరఫున మాట్లాడిన వారినే లక్ష్యంగా చేసుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.

ఎన్నికల సమయంలో రైతులు, యువత, విద్యార్థుల కోసం పెద్ద పెద్ద మాటలు చెప్పిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. అని నిలదీశారు.

"రెడ్ బుక్" అంటే చట్టం కంటే పైచేయి సాధించే పుస్తకమా? లేక అధికారాన్ని ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై కేసులు పెట్టే మార్గదర్శకమా? అని ప్రశ్నించారు.

ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం ప్రశ్నించడం నేరం కాదని, ప్రజల తరఫున పోరాడే నాయకులను అణచివేసే ప్రయత్నాలు ఎంత చేసినా వైఎస్సార్సీపీ వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు. కేసులతో భయపెట్టవచ్చు... కానీ ప్రజల గొంతును అణిచివేయలేరు. రైతులు, విద్యార్థులు, యువత తరఫున పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో వైస్సార్సీపీ విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి నగర ప్రధాన కార్యదర్శులు పులి కార్తికేయ, నవీన్,హరీష్, అశోక్,బబ్లు, బాబా ఇమ్రాన్,రఫీ,చరణ్,ఫయాజ్,మధు,రఘు,శేఖర్,విజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## వీఆర్వో కుమారస్వామిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని దళితుల ఆందోళన




బుక్కరాయసముద్రం, జూన్ 30 (అనంత ప్రభ)
బుక్కరాయసముద్రం ఎమ్మార్వో ఆఫీస్ నందు దళితులకు కేటాయించిన జంతలూరు గ్రామ రెవెన్యూ సర్వే నెంబర్లు 276/1, 276/4లోని అసైన్మెంట్ భూములను కాపాడాలని, ఆ భూములకు సంబంధించిన వ్యవహారంలో విధులను దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ వీఆర్వో కుమారస్వామిపై వెంటనే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బుక్కరాయసముద్రం తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళితులు ప్లకార్డులతో ధర్నా నిర్వహించారు.

ఆందోళనకారులు మాట్లాడుతూ, 2023 సంవత్సరంలో అప్పటి తహసీల్దార్ దళితులకు కేటాయించిన ప్రభుత్వ అసైన్మెంట్ భూములను గుర్తిస్తూ ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేశారని తెలిపారు. అనంతరం ఆ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకునే ఉద్దేశంతో అధికార దుర్వినియోగానికి పాల్పడి, తప్పుడు రికార్డులు సృష్టించి, చట్టాలకు విరుద్ధంగా తన భార్య పేరుతో ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేయించినట్లు వీఆర్వో కుమారస్వామిపై తీవ్ర ఆరోపణలు చేశారు.

అసైన్మెంట్ భూములను వ్యక్తిగత ప్రయోజనాల కోసం మార్చడం, ప్రభుత్వ రికార్డులతో చెలగాటమాడడం, దళితుల భూ హక్కులను హరించే విధంగా వ్యవహరించడం అత్యంత తీవ్రమైన విషయమని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, వీఆర్వో కుమారస్వామిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


గత నాలుగు రోజులుగా జంతలూరు మాదిగ రెండు వందల కుటుంబాలు సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలో, అలాగే బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో వరుసగా నిరసనలు నిర్వహించడంతో ఎట్టకేలకు బుక్కరాయసముద్రం తహసీల్దార్ స్పందించి, వీఆర్వో కుమారస్వామిపై బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో జూలై 1వ తేదీన భారత రాష్ట్రపతి, గౌరవ ముఖ్యమంత్రి మరియు కేంద్ర మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా జంతలూరు మాదిగ రెండు వందల కుటుంబాల సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లేందుకు ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించాలని ముందుగా నిర్ణయించినప్పటికీ, వీఆర్వో కుమారస్వామిపై బుక్కరాయసముద్రం తహసీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో జూలై 1న ఎటువంటి ధర్నా లేదా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం లేదని సంబంధిత అధికారులకు తెలియజేస్తున్నామని ఆందోళనకారులు స్పష్టం చేశారు.

దళితులకు కేటాయించిన ప్రభుత్వ భూములను కాపాడే వరకు తమ పోరాటం ఆగదని, చట్టప్రకారం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని దళితులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆందోళనకారులు హెచ్చరించారు.

# పంపనూరు క్షేత్ర అభివృద్ధికి తొలి విరాళం అందజేసిన పరిటాల సునీత





- మొదటి విడతగా రూ.6.70కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- దాతల విరాళాల సేకరణను ప్రారంభించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

ఆత్మకూరు, జూన్ 30 (అనంత ప్రభ)
జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తొలి విరాళాన్ని అందజేశారు. వేలాది మంది భక్తులతో నిత్యం ఆధ్యాత్మిక వాతావరణం కనిపించే పంపనూరు క్షేత్రంలో పలు భవనాల నిర్మాణం, ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని చాలా రోజుల నుంచి ప్రతిపాదన ఉంది. అయితే ఇందుకు భారీ స్థాయిలో నిధులు కావాల్సి ఉందని ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లారు. ఆమె వెంటనే దేవాదాయశాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సునీత చొరవతో ప్రభుత్వం రూ.14.20 కోట్లు నిధులను మంజూరు చేసింది. మొదటి విడతగా 6కోట్ల 70లక్షల రూపాయలు విడుదల చేస్తూ పనులు ప్రారంభించడానికి అనుమతులిచ్చింది. ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు మ్యాచింగ్ గ్రాంట్ క్రింద మొదటి విడతగా 1కోటి 34 లక్షలు అవసరం ఉన్న నేపథ్యంలో విరాళాల సేకరణ చేపట్టారు. ఆలయ అభివృద్ధి కోసం మొదటి విరాళాన్ని ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఆలయం కోసం దాతలు, ప్రజలు ముందుకొచ్చి తమ వంతు విరాళాలు అందించడం ప్రారంభించారు. అయితే ఇందులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా నేరుగా దేవాలయానికి సంబంధించిన అకౌంట్ లో జమ అయ్యేలా స్కానర్ ద్వారా చెల్లింపులు చేపట్టారు. ఈ స్కానర్ ద్వారా ఎమ్మెల్యే సునీత తొలి విరాళాన్ని అందించారు. తొలి రోజే రూ.10లక్షల రూపాయలు విరాళాల్ని దాతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాతలను ప్రత్యేకంగా అభినందించారు. విరాళాలు నేరుగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి బ్యాంకు ఖాతాకు జమయ్యేలా చేశామన్నారు. మన దేవాలయాన్ని మనమే అభివృద్ధి చేసుకునే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలోనే ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని.. ఆలయ ప్రాశస్త్యం కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు ఉండే విధంగా పనులు జరుగుతాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# జయపురం లో ముగిసిన మొహరం వేడుక







- పాడి పంటలతో చల్లగా కాపాడాలని మొక్కుకున్న భక్తులు
- భక్తిశ్రద్ధల నడుమ జలిదికి తరలిన పీర్ల స్వాములు

కూడేరు, జూన్ 30 (అనంత ప్రభ)
కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామంలో మంగళవారం రోజున మొహరం పండుగ భక్తిశ్రద్ధుల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున పీర్ల స్వాములు అగ్నిగుండం ప్రవేశం చేసిన అనంతరం పురవీధులకుండా తప్పెట్లతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు పీర్ల స్వాములు అగ్నిగుండం చుట్టూ ప్రదర్శనలు చేసిన అనంతరం భక్తులు బెల్లం, చక్కెర తో పీర్లకు చదివింపులు చదివించి పీర్ల స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలో పాడిపంటలతో ఆరోగ్య ఐశ్వర్యతో ప్రతి ఒక్కరిని చల్లగా చూడాలని వచ్చే ఏడాది వరకు పీర్లస్వామి ఆశీస్సులు అందరు పైన ఉండాలని భక్తుల మొక్కుకున్నారు. పండుగ సందర్భంగా యువత ఉత్సాహంగా పీర్ల స్వాముల ముందు చిందులు తొక్కుతూ భక్తిశ్రద్ధల నడమ జలధి కి తరలించారు.

## ఉత్తమ రైతు అవార్డుతో పరిమి చరణ్‌కు ఘన సత్కారం




యాడికి, జూన్ 30 (అనంత ప్రభ)
ఉద్యాన పంటల సాగులో విశిష్ట ప్రతిభ కనబరిచి అధిక దిగుబడులు సాధించిన యాడికి మండలం రాయలచెరువు గ్రామానికి చెందిన రైతు పరిమి చరణ్‌కు ఉత్తమ రైతు అవార్డు ప్రదానం చేశారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా పరిమి చరణ్ ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని అందుకున్నారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను వినియోగిస్తూ ఉద్యాన పంటల సాగులో వినూత్న విధానాలను అవలంబించిన చరణ్, రైతాంగానికి ఆదర్శంగా నిలిచారని ప్రజాప్రతినిధులు కొనియాడారు. కృషి, పట్టుదలతో వ్యవసాయంలో విజయాలు సాధించి ఇతర రైతులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నాణ్యమైన దిగుబడులు సాధించడం ద్వారా రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావచ్చని పేర్కొన్నారు. పరిమి చరణ్ సాధించిన విజయాలు మరెందరో రైతులకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆకాంక్షించారు

## ఇద్దరు ఉపాధ్యాయులకు ఘన పదవీ విరమణ సన్మానం



ఆదోని, జూన్ 30 (అనంత ప్రభ)
ఆదోని మండలం దొడ్డనగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులు కోటపాటి వెంకటస్వామి, ఉపాధ్యాయులు వై వెంకట సుబ్బారెడ్డికి ఘనంగా పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఇద్దరు ఉపాధ్యాయులు ఒకేరోజు పదవీ విరమణ చేయడంతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. కోటపాటి వెంకటస్వామి 1990లో పెద్దకడబూరు మండలం బసలదొడ్డి గ్రామంలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి అనంతరం పీకలబెట్టు, కమ్మరిచేడు, అలసందగుత్తి, నేమకల్లు, సంతకుళ్లూరు, దొడ్డనగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి ప్రధానోపాధ్యాయులుగా పదవీ విరమణ పొందారు. వై వెంకట సుబ్బారెడ్డి 1998లో కౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి సాతనూరు, నగరూరు, బదినేహాలు, దొడ్డనగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇద్దరు ఉపాధ్యాయులు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దొడ్డనగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శివప్ప, సర్పంచ్ కే పార్వతి డిప్యూటీ డీఈఓ రాజేంద్రప్రసాద్, ఎంఈఓ రంగన్న, డివిజన్ పరిధిలోని ఎంఈఓలు, తోటి ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, చిన్ననాటి స్నేహితులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన యాడికి మండల వైసీపీ నేతలు



యాడికి, జూన్ 30 (అనంత ప్రభ)

యాడికి మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఎం. సంజీవరాయుడు ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వైయస్ జగన్‌ను కలిసిన వారిలో యాడికి మండల వైసీపీ మైనార్టీ అధ్యక్షుడు పఠాన్ ఫరూక్, వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పెద్దపేట లక్ష్మీదేవి, చందన వెంకటరామిరెడ్డి, వెంగన్నపల్లి పంపిరెడ్డి, బ్రహ్మమేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు గ్లూకోమీటర్, వెయింగ్ మిషన్ వితరణ



యాడికి, జూన్ 30 (అనంత ప్రభ)

యాడికిలోని అగాపే వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధుల ఆరోగ్య పరిరక్షణకు యాడికి ఆదిత్య మెడికల్స్ ప్రొప్రైటర్ గంగవరం పవన్ తన వంతు సహాయం అందించారు. ఆశ్రమంలోని వృద్ధులకు ప్రతి నెల షుగర్ టెస్టింగ్, బరువు పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన పరికరాలు లేవని గుర్తించిన ఆయన, తన స్నేహితులు, కుటుంబ సభ్యుల సహకారంతో గ్లూకోమీటర్, వెయింగ్ మిషన్‌ను ఆశ్రమానికి వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మాట్లాడుతూ వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన పరికరాలు అందించిన ఆదిత్య పవన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ప్రతి నెల షుగర్ పరీక్షలు, బరువు కొలతలు సులభంగా నిర్వహించేందుకు ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అగాపే ఆశ్రమానికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన విధంగా సహాయం అందించాలని ఆయన కోరారు. వృద్ధుల సేవకు చేయూతనిచ్చే ప్రతి ఒక్కరి సహకారం ఆశ్రమానికి ఎంతో విలువైనదని తెలిపారు

## లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం





యాడికి, జూన్ 30 (అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు గ్రామంలోని లీలావతి వృద్ధాశ్రమంలో పచ్చారుమేకలపల్లె గ్రామానికి చెందిన మాదినేని మహేష్, మాధవి ఆశ్రమంలోని వృద్ధులకు భోజన ఏర్పాట్లు చేశారు. వృద్ధుల పట్ల ఆప్యాయతతో ముందుకు వచ్చి భోజనం అందించడం పట్ల ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి, ఆశ్రమంలోని వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాదినేని మహేష్, మాధవి కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత పెరగాలని వారు ఆకాంక్షించారు. లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

## శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి ఇన్‌ఛార్జ్‌గా కునిగిరి నీలకంఠ నియామకం





BHARATIYA JANATA PARTY
Andhra Pradesh

PVN MADHAV
State President
Cell : +91 9440610818

Door No. 33-9-15/33-9-6, Boyapativari Street, Sitarampuram, VIJAYAWADA-520002. A.P.
Phone:0866-2441135 | Fax: 0866-2441137 | Email: pvnmadhav2@gmail.com

LT.NO.APBJP/HQ/2026/0094

Vijayawada
30 June 2026

The following organisational appointments shall come into immediate effect.

District Incharges

| S.No | District | Name |
|---|---|---|
| 1 | Parvathipuram Manyam | Shri Polimera Srinivasa Rao |
| 2 | Alluri Sitharama Raju | Shri Putta Gangaiah |
| 3 | Polavaram | Shri Gade Srinivasa Rao |
| 4 | Srikakulam | Shri Ravinder Reddy Medapati |
| 5 | Vizianagaram | Shri N Vijayananda Reddy |
| 6 | Visakhapatnam | Smt.Reddi Pavani |
| 7 | Anakapalli | Shri A P R Chowdary |
| 8 | Kakinada | Shri Akula Sridhar |
| 9 | Dr. B.R. Ambedkar Konaseema | Shri Karanki Srinivas |
| 10 | East Godavari | Shri Budda Lakshmi Narayana |
| 11 | West Godavari | Smt Sri Devi Relangi |
| 12 | Eluru | Shri Ram Kumar Chilukuri |
| 13 | Krishna | Smt.Bhogireddi Adi Lakshmi |
| 14 | NTR | Shri Venkata Subba Rao Narni (Tataji) |
| 15 | Guntur | Shri Y V R Mohan (Dorababu) |
| 16 | Palnadu | Shri. Thoganti Sreenivas<br>Shri.Avula Nagendra Kumar Yadav (District Co Incharge) |
| 17 | Bapatla | Shri Gajula Venkaiah Naidu |
| 18 | Prakasam | Shri G Bharath Kumar |
| 19 | Markapuram | Shri Kokkera Srinivas Yadav |
| 20 | SPSR Nellore | Shri Chandra Sekhar Bheemineni |
| 21 | Tirupati | Shri P V Krishna Reddy |
| 22 | Chittoor | Shri K V Lakshmi Narayana Reddy |
| 23 | Annamayya | Shri T D Vara Prasad |
| 24 | Kadapa | Shri Kolla Chitti Babu |
| 25 | Sri Satyasai | Shri Kunigiri Neelakanta |
| 26 | Anantapur | Shri Bestha Chandrappa |
| 27 | Kurnool | Shri.Sandireddy Srinivasulu |
| 28 | Nandyal | Shri P D Pardhasaradhi<br>Shri.Ambili Kasi Vishwanath (District Co Incharge) |


(P V N Madhav)
State President
Bharatiya Janata Party
Andhra Pradesh

BJP4Andhra www.apbjp.org

ఆదోని, జూన్ 30 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు కునిగిరి నీలకంఠను శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ సత్యసాయి జిల్లాకు కీలక బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగేందుకు ఈ నియామకం దోహదపడుతుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కునిగిరి నీలకంఠ గతంలో బిజెపి కర్నూలు జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. వివిధ జిల్లాల ఇన్‌ఛార్జ్‌గా కూడా పనిచేసి పార్టీ అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా పూర్తి చేశారు. ఆదోనికి చెందిన సీనియర్ నాయకుడికి శ్రీ సత్యసాయి జిల్లా బాధ్యతలు రావడం పట్ల బిజెపి నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా శ్రీ సత్యసాయి జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని కునిగిరి నీలకంఠ తెలిపారు

## వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలిఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



ఆత్మకూరు, జూన్ 30 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల పరిధిలోని వడ్డుపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులకు ఆమె విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందజేశారు. వ్యవసాయానికి ఎలాంటి అంతరాయాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులను ఆదేశించారు.రైతులు ట్రాన్స్ ఫార్మర్ల కోసం దరఖాస్తు చేసుకోగా.. వారికి ఇటీవల మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో సబ్ స్టేషన్ వద్ద ఎమ్మెల్యే సునీత చేతుల మీదుగా రైతులకు ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు ధ్రువీకరణ పత్రాలతో పాటు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను అందజేశారు. ఈకార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత ఐదేళ్లలో రైతులు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల కోసం చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. దరఖాస్తు చేసుకుని సంవత్సరాలు గడుస్తున్నా.. మంజూరు కాకపోవడంతో పంటల సాగు నిలిచిపోయిందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లను మంజూరు చేయిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖ అధికారులను కలిసి రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా స్తంభాలు, వైర్, ఇతర సామాగ్రి వచ్చేలా చూస్తున్నామన్నారు. ఈ రెండేళ్లలోనే 4విద్యుత్ సబ్ స్టేషన్లు తీసుకుని రావడంతో పాటు రికార్డ్ స్థాయిలో ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించామన్నారు. పంటలు సాగు చేసే రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సహకరించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు

## మానవత్వం చాటిన పాత్రికేయ బృందము



యాడికి, జూన్ 30 (అనంత ప్రభ)

విధి వక్రించి తల్లిదండ్రుల ప్రేమకు దూరమైన నలుగురు చిన్నారులకు అండగా నిలిచి పాత్రికేయ బృందం మానవత్వాన్ని చాటుకుంది. యాడికి మండలం పెద్దపేట గ్రామానికి చెందిన శివప్రసాద్, హైమావతి దంపతుల విషాద ఘటనతో వారి నలుగురు పిల్లలు అనాథలుగా మారిన విషయం తెలుసుకున్న మాటకోసం ఎడిటర్ జోగిరెడ్డి తన తోటి పాత్రికేయులతో కలిసి మంగళవారం చిన్నారులను పరామర్శించారు.

క్షణికావేశంలో జరిగిన ఘటనలో తండ్రిని కోల్పోయి, తల్లి జైలుకు వెళ్లడంతో చిన్నారులు ఒక్కసారిగా దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. తల్లి ప్రేమ, తండ్రి ఆసరా రెండూ కోల్పోయిన ఆ చిన్నారుల పరిస్థితిని తెలుసుకున్న జోగిరెడ్డి వెంటనే వారి వద్దకు వెళ్లి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు చదువే మీ భవిష్యత్తుకు బాట వేస్తుంది. ధైర్యంగా ముందుకు సాగాలి అంటూ ధైర్యం నింపారు. వారి చదువుకు తోడ్పాటుగా పెన్నులు, పెన్సిళ్లు, నోట్‌బుక్స్ తదితర విద్యా సామగ్రిని అందజేశారు. భవిష్యత్తులో కూడా వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ కళాశాల ప్రిన్సిపల్ నిర్మల, పాత్రికేయులు శివషణ్ముఖరెడ్డి, శ్రీనివాసులు గౌడ్, నూర్‌భాషా, మహమ్మద్ ఫారుక్, కుండా లక్ష్మీనారాయణ, ప్రెస్ సీనా, మూలింటి శివప్రసాద్, రాయుడు, రహంతుల్లా, బండారు బాలకృష్ణ, రామకృష్ణ, ధనుంజయ, నాగేశ్వరయ్య, ఆగాపే ఆశ్రమ వ్యవస్థాపకులు బత్తల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు సైకిల్లు ను పంపిణీ చేసిన తెదేపా నాయకులు నూతనపాటి విశ్వనాథ్



కూడేరు, జూన్ 30 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కదరకుంట గ్రామం లో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మరియు సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సూచన మేరకు మంగళవారం రోజున కడదరకుంట లో ఇన్ఫ్లుఎన్స్ చార్టిబుల్ ఫౌండేషన్ సహకారం తో 50% సబ్సిడీ తో 42మంది కి విద్యార్థులకు సైకిల్స్ ను గ్రామ టీడీపీ నాయకులు నూతన పాటి విశ్వనాథ్, నూతన పాటి ప్రమోద్,వడ్డే శివ,వడ్డే తిరుపతయ్య, ఎం.శివ ఎరుకల లోకేష్ నాయకులు చేతులు మీదుగా పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామం లో 42మంది విద్యార్థుల సహకారం కు అందించడం జరిగింది. ఇలాంటి సేవ, ఉపాధి కార్యక్రమలు ఇంకా మరిన్నో చేస్తామని ఇదే మా ఐ సి ఎఫ్ సంస్థ ముఖ్య ఉదేశ్యం అని ఆ సంస్థ చెర్మన్ ఏస్. విజయ్ కుమార్ తెలిపారు. అలాగే ఆ సంస్థ అకౌటెంట్ రాజకుమార్,మండల కో ఆర్డినేటర్ పి.మర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడదరకుంట గ్రామ ప్రజలు ఐ సి ఎఫ్ సంస్థ కు మరియు పయ్యావుల సోదరలకు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రతిపక్షం ప్రశ్నిస్తే అణిచివేస్తారా? అన్యాయంగా కేసులు పెడతారా: ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి



ఆలూరు, జూన్ 30 (అనంత ప్రభ)

ప్రతిపక్షం ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అణిచివేయడం, అన్యాయంగా కేసులు పెట్టడం సరికాదని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడారు. టీడీపీ ఇన్‌చార్జ్ జ్యోతమ్మ గత రెండేళ్లుగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఉంటూ ప్రజల కోసం చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న తనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. ఒక మహిళా ప్రజాప్రతినిధిగా తాను ఎప్పుడూ వ్యక్తిగత విమర్శలకు దిగలేదని తెలిపారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలకు మేలు చేయడం, ఉపాధి అవకాశాలు కల్పించడం, పేదల సమస్యలు పరిష్కరించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అన్నారు. రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం వ్యవస్థలను ఉపయోగించుకోవడం తగదన్నారు. తనపై వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలిపారు. టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ బీసీ మహిళా ప్రతినిధిగా ఉంటూ బీసీ ఎమ్మెల్యేగా ఉన్న తనపై అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలు మానుకుని నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ మహిళపై ఎ□ధింపులు తగవు: ఎమ్మెల్యే విరుపాక్షి



ఆలూరు, జూన్ 30 (అనంత ప్రభ)

ఆలూరు మండలం పెద్ద హోతూరు గ్రామంలో అంగన్వాడీ టీచర్ లేపాక్షి గత నాలుగు నెలలుగా టీడీపీ కార్యకర్త వేధింపులు ఎదుర్కొని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి స్పందించారు. ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలిని నాయకులు, కార్యకర్తలతో కలిసి పరామర్శించి పార్టీ తరఫున పూర్తి నైతిక మద్దతు ప్రకటించారు. టీడీపీ కార్యకర్త వీరేష్ అంగన్వాడీ కేంద్రం వద్దకు వచ్చి ఫొటోలు తీస్తూ, అసభ్యకర పదజాలంతో దూషిస్తూ బెదిరించడంతో మనస్తాపానికి గురైన అంగన్వాడీ టీచర్ లేపాక్షి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని ఆరోపించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శించారు. సదరు వ్యక్తిపై వెంటనే కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించాలని, ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు

## సనపలో ప్రశాంతంగా ముగిసిన మొహరం వేడుక



ఆత్మకూరు, జూన్ 30 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం సనప గ్రామంలో మంగళవారం రోజున మొహరం పండుగ భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకున్నారు. ఈ మొహరం వేడుకకు ఆత్మకూరు మండలఎస్సై గౌతమ్ మరియు వారి సిబ్బంది ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలు ఉల్లాసంగా ఉత్సాహంగా మొహరం పండుగ ఎటువంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా పండగ జరుపుకుంటున్నారు

## రామాలయ నిర్మాణానికి శిల్పా రియల్ ఎస్టేట్ యజమాని గుండ్రెడ్డి రాఘవరెడ్డి రూ.25 వేల విరాళం



ఆదోని, జూన్ 30 (అనంత ప్రభ)

ఆదోని న్యూ అమరావతి నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి శిల్పా రియల్ ఎస్టేట్ యజమాని గుండ్రెడ్డి రాఘవరెడ్డి రూ. 25,000 నగదు విరాళం అందించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా విరాళం అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మధుసూదన శర్మ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలపై రాఘవరెడ్డికి ఉన్న అభిమానం, సమాజ సేవ పట్ల ఉన్న నిబద్ధతకు ఈ విరాళం నిదర్శనమని తెలిపారు. ఆలయ నిర్మాణానికి అందించిన ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగపడుతుందని కాలనీవాసులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు గుండ్రెడ్డి రాఘవరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆయనకు శ్రీరాముని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు


## అంగన్వాడీ టీచర్ లేపాక్షమ్మకు న్యాయం చేయాలి.. నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తా: మాన్వి దేవేంద్రప్ప




ఆలూరు, జూన్ 30 (అనంత ప్రభ)

ఆలూరు నియోజకవర్గం పెద్దహొత్తూరు గ్రామంలో అంగన్వాడీ టీచర్ కురుబ లేపాక్షమ్మ ఆత్మహత్యాయత్నం ఘటనపై రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పరామర్శించారు. పెద్దహొత్తూరు గ్రామంలో దాదాపు 20 సంవత్సరాలుగా అంగన్వాడీ టీచర్‌గా పనిచేస్తున్న లేపాక్షమ్మ నిన్న ఆత్మహత్యాయత్నం చేయగా స్థానికులు గమనించి ఆలూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న సమయంలో మరోసారి దాడి చేసేందుకు ప్రయత్నించిన వ్యక్తిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఘటనపై లేపాక్షమ్మను పరామర్శించిన మాన్వి దేవేంద్రప్ప వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన సురేష్ అనే వ్యక్తి అసభ్య పదజాలంతో దూషించి అవమానపరచడంతో మనస్తాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు బాధితురాలు తెలిపింది. మహిళల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించడం బాధాకరమని మాన్వి దేవేంద్రప్ప అన్నారు. అనంతరం లేపాక్షమ్మ కుటుంబ సభ్యులతో కలిసి ఆలూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి, నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కర్నూలు జిల్లాలో కురుబలపై జరుగుతున్న దాడులపై అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, కురుబల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కృషి చేస్తామని మాన్వి దేవేంద్రప్ప పేర్కొన్నారు

## శ్రీ ఛాయ సోమేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి పంచామృత అభిషేకం, పూజలు జరిపించిన బాణా నాగేశ్వర్ రెడ్డి



తాడిపత్రి, జూన్ 30 (అనంత ప్రభ)

తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లాలోని పానగల్లు గ్రామంలో వెయ్యి సంవత్సరాల క్రితం వెలిసిన ప్రాచీన శ్రీ ఛాయ సోమేశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్స్ సెక్రెటరీ, మాజీ ఆలయ చైర్మన్ బాణా నాగేశ్వర్ రెడ్డి ముందుగా పురావత్ శాఖ, దేవాదాయ శాఖ సహకారంతో శ్రీ ఛాయ సోమేశ్వర స్వామి ఆలయంలో నిజ జేష్ఠ మాస పౌర్ణమి సందర్భంగా అర్చకుల వారితో శివలింగానికి పంచామృత అభిషేకం, పూజలు జరిపించి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను సేకరించి ఆలయాన్ని తిలకించడం జరిగినది ఆయనతోపాటు జియాలజిస్ట్ శివ, యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రవీణ్ రెడ్డి







## మలబద్ధకంతో ముప్పుతిప్పలు పడుతున్నారా? ఈ ఆయుర్వేద చిట్కాలు పాటించండి

### త్రిఫల చూర్ణం

మలబద్ధకం నుంచి ఉపశమనాన్ని కలిగించే అత్యంత ప్రభావవంతమైన ఆయుర్వేద నివారణల్లో త్రిఫల చూర్ణం ఒకటి. వేడి నీటిలో దీన్ని కలుపుకుని త్రిఫల టీని తయారుచేసుకోవచ్చు. అర టీ స్పూన్ ధనియాలు, పావు టీ స్పూన్ యాలకులు పొడి చేసుకుని త్రిఫల చూర్ణంతో పాటు ఒక గ్లాసు నీటిలో కలుపుకుని తాగొచ్చు. పేగు కదలికలు బాగుండేలా చేస్తుంది.

వేయించిన సోంపు గింజలు

ఒక గ్లాసు గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ వేయించిన లేదా పొడి చేసిన సోంపు గింజలు కలపాలి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. గ్యాస్ట్రిక్ ఎంజైమ్ లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది.

### బేల్ పండు గుజ్జు

వెలగక్కాయని బేల్ పండు అని కూడా పిలుస్తారు. ఇది మలబద్ధకం సమస్యని నివారిస్తుంది. సాయంత్రం భోజనానికి ముందు అరకప్పు బేల్ పండు గుజ్జు, ఒక టీ స్పూన్ బెల్లం కలిపి తినాలి. బేల్ రసంలో కొద్దిగా చింతపండు నీళ్ళు, బెల్లం కలిపి షర్బత్ లాగా చేసుకుని తీసుకోవచ్చు. దయాబెటిక్ బాధితులైతే ఈ పండు తినే ముందు వైద్యుని సలహా తీసుకోవాలి. ఇది ఎక్కువ మోతాదులో తీసుకోకూడదు. ఎందుకంటే కడుపుని మరింత ఇబ్బంది పెడుతుంది.

## డయాబెటిస్ ఉన్నవారు పరగడుపున ఖాళీ పొట్టతో తినాల్సిన ఫుడ్స్ ఇవే




రోజంతా శరీరం ఉత్తేజంగా పని చేయాలంటే పరగడుపున తినే ఆహారం ముఖ్య పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు అల్పాహారం విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. వారు పొట్ట నిండడమే కాదు, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలో నెమ్మదిగా విడుదల చేసే ఆహారాలను ఎంపిక చేసుకోవాలి. అల్పాహారంలో షుగర్ స్థాయిలను అధికంగా చేసే ఫుడ్ ను తింటే రోజంతా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మధుమేహం ఉన్నవారు ఉదయానే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అధికంగా కలిగి ఉండే అవకాశం ఉంది. ఎందుకంటే మన కాలేయం అదనపు గ్లూకోజ్ని ఉత్పత్తి చేస్తుంది. మీకు దాహంగా అనిపించినా, అతిగా మూత్ర విసర్జన చేసినా, ఉదయాన్నే చూపు మందగించినట్టు అనిపించినా... మీ రక్తంలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నట్టు లెక్క. కాబట్టి ఆహార పరంగా జాగ్రత్తలు తీసుకోవాలి. పరగడుపునే తినాల్సిన సూపర్ ఫుడ్స్ ఇవే.

1. ఉదయాన పరగడుపున ఒక స్పూను ఆవు నెయ్యిలో చిటికెడు పసుపు పొడి కలుపుకొని తినేయాలి. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెరగకుండా రోజంతా కాపాడడంలో ముందుంటుంది. అలాగే తీపి పదార్థాలు తినాలన్న కోరికలను కూడా నియంత్రిస్తుంది. నెయ్యి పొట్ట నిండిన భావనను పెంచితే, పసుపు శరీరంలో ఇన్ఫ్లమేషన్ ను తగ్గిస్తుంది.

2. ఒక టేబుల్ స్పూన్ ఆపిల్ సిడర్ వెనిగర్ తాగిన మంచిదే. లేదా ఒక స్పూన్ ఉసిరి రసం తాగిన ఉత్తమమే. ఇది లేకుంటే గ్లాసు నీటిలో నిమ్మరసం కలిపి పరగడుపున తాగేయండి. ఈ ద్రావకాలు శరీరంపై ఆల్కలైజింగ్ ప్రభావాన్ని చూపిస్తాయి. శరీరాన్ని ఆల్కలీన్గా ఉంచడానికి ఈ ద్రవ పదార్థాలను ఎంచుకోవచ్చు.

3. దాల్చిన చెక్క వల్ల మధుమేహలుకు ఎంతో ఉపయోగం. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే ఒక మసాలా. రోజంతా రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది. దాల్చిన చెక్కతో టీ చేసుకుని తాగితే మంచిది.

4. మెంతి నీరు మధుమేహలకు నిజంగానే సూపర్ ఫుడ్. దీన్ని తీసుకోవడం వల్ల శరీరం కార్బోహైడ్రేట్లను శోషించుకోకుండా కాపాడుతుంది. ఒక టీ స్పూన్ మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి ఉదయం లేచాక ఆ నీటిని తాగేయాలి. ఆ గింజలను కూడా నమిలి మింగేయాలి. ఇలా నెల రోజులు చేస్తే చాలు పూర్తిగా అదుపులోకి వచ్చేస్తుంది.

## వారానికోసారి బాడీ మసాజ్ చేయించుకుంటే ఈ సమస్యలన్నీ మాయం

మనదేశంలో బాడీ మసాజ్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. కానీ వాటికి వెళ్లే వారి సంఖ్య తక్కువే. కేవలం ధనవంతులు మాత్రమే బాడీ మసాజ్ సెంటర్లకు వెళుతూ ఉంటారు. బాడీ మసాజ్ అంత అవసరం లేదని అనుకుంటూ ఉంటారు చాలామంది. నిజానికి బాడీ మసాజ్ మన శరీరానికి చాలా అవసరం. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను కట్టడి చేస్తుంది. వారానికి ఒక్కసారి బాడీ మసాజ్ చేయించుకున్నా చాలు, ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



%ఒత్తిడి

మసాజ్ చేయడం వల్ల శరీరంలోని కార్టిసాల్ హార్మోన్ స్థాయిలు తగ్గుతాయి. ఈ కార్టిసోల్ హార్మోన్ వల్లే ఒత్తిడి అధికంగా అనిపిస్తుంది. మనకి ఏదైనా ఒత్తిడిగా అనిపించింది అంటే శరీరంలో కార్టిసోల్ హార్మోన్ ఉత్పత్తి అవుతోందని అర్థం. ఈ హార్మోన్స్ స్థాయిలను తగ్గించడం ద్వారా ఒత్తిడి, మానసిక ఆందోళనలను అదుపులో ఉంచవచ్చు. ఫలితంగా మనసు శరీరం, రిలాక్స్ గా ఉంటాయి.

కండరాల నొప్పి

బాడీ మసాజ్ చేయడం వల్ల శరీరం మొత్తం రక్తప్రసరణ సవ్యంగా జరుగుతుంది. శరీరానికి ఆనందాన్,ని ప్రశాంతతను అందించే ఎండార్ఫిన్ హార్మోను విడుదల చేయడానికి బాడీ మసాజ్ సహకరిస్తుంది. దీనివల్ల కండరాల ఒత్తిడి, నొప్పి తగ్గుతాయి. ఇది శారీరక ఆరోగ్యానికి మంచిది.

నిద్ర కోసం

నిద్రపోయే ముందు మసాజ్ చేయించుకుంటే ఎంతో ప్రశాంతంగా నిద్ర పడుతుంది. బాడీ మసాజ్ చేయించుకున్న వారికి నిద్ర నాణ్యత ఎక్కువ. శరీరం, మనసు రెండూ ప్రశాంతంగా ఉంటాయి. కనుక నిద్ర కూడా సంపూర్ణంగా పడుతుంది. ఆందోళన, ఒత్తిడి లాంటివి ఉండవు.

రోగనిరోధక శక్తికి

బాడీ మసాజ్ చేయడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ ను తగ్గించడమే కాదు తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. తెల్ల రక్త కణాల సంఖ్య పెరగడం వల్ల మన రోగనిరోధక వ్యవస్థ సమర్థంగా పనిచేస్తుంది. తక్కువ అనారోగ్యాలకి గురవుతారు. అందుకే వారానికి ఒకసారైనా కచ్చితంగా మసాజ్ చేయించుకోవాలి.

అలసట తగ్గి...

బాడీ మసాజ్లు వారానికి రెండు లేదా మూడుసార్లు చేయించుకుంటే మానసికంగా అలసట తగ్గుతుంది. మెదడుకు రక్త ప్రవాహం పెరుగుతుంది. దీనివల్ల ఆలోచనల్లో, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతుంది. దృష్టి మెరుగుపడుతుంది. ఉత్పాదకత, సృజనాత్మకత లాంటివి పెరుగుతాయి.

ఆపరేషన్ చేయించుకున్నాక శరీరం మొత్తం మళ్లీ సవ్యంగా రక్తప్రసరణ చేయడానికి బాడీ మసాజ్ ఉపయోగపడుతుంది. గాయాల వల్ల కలిగే నొప్పి నుంచి ఈ మసాజ్ ఉపశమనం లభిస్తుంది.

## డ్రైఫ్రూట్స్ చిక్కీ ఇంట్లోనే ఇలా చక్కగా చేసేయండి

**కావాల్సిన పదార్థాలు, బాదం పప్పులు – పదిహేను**
**జీడిపప్పులు – పది, పిస్తా పప్పులు – పది**
**గుమ్మడి గింజలు – మూడు స్పూన్లు, ఎండు నల్ల ద్రాక్షలు – పది**
**నువ్వులు – నాలుగు స్పూన్లు, బెల్లం తురుము – ఒక కప్పు**
**నీళ్లు – సరిపడా, నెయ్యి – ఒక చెంచా**

కావాల్సిన పదార్థాలు

1. బాదం పప్పులు, జీడిపప్పులు, పిస్తాలు, ఎండు నల్లద్రాక్షలు సన్నగా తరుక్కోవాలి.
2. స్టవ్ మీద కళాయి పెట్టి డ్రై ఫ్రూట్స్ని వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి.
3. ఇప్పుడు అదే కళాయిలో ఒక చెంచా నెయ్యి వేయాలి. అందులో ఒక కప్పు బెల్లం, కాస్త నీరు వేసి బాగా కలుపుకోవాలి.
4. బెల్లం పాకం వచ్చేలా తయారయ్యాక అందులో ముందుగా వేయించిపెట్టుకున్న నట్స్ తో పాటూ, వేయించిన నువ్వులు, గుమ్మడి గింజలు కూడా వేసి బాగా కలపాలి.
5. ఒక పళ్లానికి అడుగున నెయ్యి రాసి అందులో ఈ మిశ్రమాన్ని పోయాలి.
6. కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు ముక్కలుగా చాకుతో కోసి, ఎండాక ముక్కలు తీసి ఒక డబ్బాలోదాచుకోవాలి. అంతే పోషకాల చిక్కీ రెడీ అయినట్టే.

చలికాలంలో డ్రైఫ్రూట్స్ తినడం చాలా ముఖ్యం. ఎందుకంటే ఈ కాలంలోనే రోగనిరోధక శక్తి తగ్గుతుంది. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల ఆ శక్తి పెరుగుతుంది. ఈ సీజన్లో వచ్చే ఎన్నో అనారోగ్యాలకు ఇవి చెక్ పెడతాయి. ఫ్యాటీ యాసిడ్లు, ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ అధికంగా ఉంటాయి. శరీరంలో రక్తప్రసరణను, హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగుపరుస్తాయి. వీటిలో ఫ్లేవనాయిడ్స్, యాంటీ యాక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకుంటాయి. ఫ్రీరాడికల్స్ తో పోరడతాయి.



## మిగిలిన ఉప్మాతో టేస్టీగా బోండాలు, పిల్లలకు నచ్చేస్తాయి

ఇంట్లో ఉప్మా చేస్తే చాలా వరకు మిగిలిపోతుంది. కారణం ఎక్కువమందికి నచ్చకపోవడమే.అలా ఉప్మా మిగిలిపోయినప్పుడు పడేయకుండా బోండాలు చేసుకుని తింటే బావుంటాయి. పిల్లలకు ఇవి బాగా నచ్చుతాయి. ఉప్మా తినని పిల్లలకు ఇలా బోండాలు చేసి పెడితే తినేస్తారు. ఆలూ బోండాలాగే ఉప్మా బోండాలు కూడా చాలా రుచిగా వస్తాయి.

**కావాల్సిన పదార్థాలు**
**వండిన ఉప్మా – రెండు కప్పులు**
**బియ్యప్పిండి – రెండు స్పూన్లు**
**కారం – అర టీస్పూను**
**వాము – అర టీస్పూను**
**బేకింగ్ సోడా – పావు టీస్పూను**
**శెనగపిండి – ఒక కప్పు**
**నీళ్లు – తగినన్ని**
**ఉప్పు – రుచికి సరిపడా**
**నూనె – వేయిండానికి సరిపడా**
**కొత్తిమీర తరుగు – రెండు స్పూన్లు**

తయారీ ఇలా

1. ఉప్మా మీకు నచ్చిన విధంగా వండుకోవాలి. చల్లారాక వాటిని ఉండలుగా చుట్టుకోవాలి.
2. ఇప్పుడు ఒక గిన్నెలో శెనగపిండి, బేకింగ్ సోడా, బియ్యప్పిండి, వాము, కారం, ఉప్పు వేసుకుని బాగా కలపాలి.
3. కొంచెం కొంచెం నీళ్లు కలుపుకుని ఉండలు కట్టకుండా కలపాలి. బోండాలు వేసుకోవడానికి వీలుగా చిక్కగా కలుపుకోవాలి.
4. కొత్తిమీర తరుగు కూడా వేసి బాగా కలపాలి.
5. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి.
6. నూనె వేడెక్కాక రుబ్బులో ముంచుకున్న ఉప్మా ఉండల్ని తీసి నూనెలో వేసి వేయించాలి.
7. ఇవి వేడిగా ఉన్నప్పుడు తింటే మంచి రుచిగా ఉంటాయి.

ఉప్మా అనే పదం ఉప్పు, మావు అనే రెండు తమిళ పదాల నుంచి పుట్టింది. అదే తెలుగు ఉప్మాగా మారింది. ఉప్మాను కొంతమంది బొంబాయి రవ్వతో చేస్తే, మరికొందరు గోధుమ నూకతో చేస్తారు. ఉప్మా తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయి. ఇది తినడం వల్ల చాలా త్వరగా జీర్ణం కాదు. పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ కలుగుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి ఉప్మా మంచి ఎంపిక.

# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్ట్‌నర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'హంజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరీ లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com